


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 11.11.2025 | సంపుటి : 2 | సంచిక :277 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Thuesday | 11.11.2025 | volume : 2 | Issue : 277 | Pages : 8 | Cost : 2/- |



ఢిల్లీ సమీపంలో భారీగా
## ఆయుధాల స్వాధీనం
2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం
హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్
పలువురు ఉగ్రవాదుల అరెస్ట్.. వారిలో నలుగురు డాక్టర్లు
04


10

అంతర్జాతీయ ప్రమాణాలు పాటించకపోతే..
## కంపెనీలు మూసేయాల్సిందే..
దగ్గుమందు మరణాలపై కేంద్రం అల్టిమేటం

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో
# భారీ పేలుడు
8 మంది మృతి.. 24 మందికి గాయాలు

ఘటనా స్థలంలో భీతావహ వాతావరణం
పేలుడు ధాటికి పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసం
ఢిల్లీ సహా సరిహద్దు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం



దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్- 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు జరిగింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా.. 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.


న్యూఢిల్లీ, నవంబర్ 10 : పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయం త్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ తెలిపింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక

- మిగతా 2 లో..



# అందెశ్రీ అస్తమయం
తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక

అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ.. జయహే తెలంగాణ
తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
02






ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం
## గడువులోగా విచారించని స్పీకర్
మరోమారు సుప్రీం గడప తొక్కిన బిఆర్ఎస్

న్యూఢిల్లీ, నవంబర్ 10 : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయిం పు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని

- మిగతా 2 లో..

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
పోలింగ్ కేంద్రాలకు తరలిని ఎన్నికల సిబ్బంది
డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది.



హైదరాబాద్, నవంబర్10 : సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103

- మిగతా 2 లో..



కేరళలో కూలిన
## వాటర్ ట్యాంకర్
- ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు
- హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు

06



06

## దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ
అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం


04

మరోమారు పెరిగిన
## బంగారం ధరలు
24 క్యారెట్ల ధర రూ.1,23,220కి చేరిక

## గ్రూప్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్
నేటి నుంచి తెలుగువర్సిటీలో ప్రక్రియ
04



జూబ్లీహిల్స్‌లో
## ఇష్టారాజ్యంగా డబ్బు పంపిణీ
ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్
చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు.

హైదరాబాద్, నవంబర్ 10 : అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నిక ల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై

- మిగతా 2 లో..




రెండో దశ పోలింగ్‌కు
## బిహార్ సిద్ధం
122 స్థానాలు.. 3.7 కోట్లమంది ఓటర్లు..

పాట్నా, నవంబర్ 10 : రెండో దశ పోలింగ్‌కు బిహార్ సిద్ధమైంది. మొత్తం 122 అసెంబ్లీ స్థానాల్లో 1,302 మంది అభ్యర్థుల భవితవ్యం మంగళవారం ఈవీఎంలలో నిక్షిప్తం కానుంది. నీతీశ్ సర్కారులోని పలువురు మంత్రులు తమ అదృష్టాన్ని పరీక్షించ ుకోనున్నారు. సంక్లిష్టమైన

- మిగతా 2 లో..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో
# సకల సౌకర్యాలు

శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీక రణ పూర్తవుతుందని అన్నారు.

హైదరాబాద్, నవంబర్ 10 : సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేష న్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను మెట్రో మార్గంతో అను సంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ. 715

- మిగతా 2 లో..

# బీహార్‌లో రెండోదశ పోలింగ్
# ప్రాంతీయ పార్టీలకు చావోరేవో

- ఉనికి చాటుకునే యత్నం
- ఎంఐఎం కూడా ప్రభావం చూపే అవకాశం



**పాట్నా, నవంబర్ 10 :** బీహార్ ఎన్నికలలో రెండవ దశ ఓటింగ్ కొన్ని ప్రాంతీయ పార్టీలకు చావోరేవోగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి బీహార్ రెండవ దశ ఎన్నికల్లో అనేక అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ పోటీలో ఉన్న చిన్న పార్టీల విజయ అవకాశాలు ఏకంగా ఎన్నికల ఫలితాన్ని మార్చే అవకాశం ఉందని చెబుతున్నారు. పెద్ద పార్టీల వ్యూహాల మధ్య, హిందుస్తానీ అవామ్ మోర్చా, వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ, రాష్ట్రీయ లోక్ మోర్చా, ఎంఐఎం వంటి పార్టీలు తమ ఉనికిని నిరూపించుకోడానికి విశేషంగా ప్రయత్నిస్తున్నాయి. బీహార్ రెండవ దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చాకు చాలా కీలకం. ఆ పార్టీ ఇమామ్‌గంజ్, బారాచట్టి, టికారి, అత్రి, సికంద్ర, కుటుంబ నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. ఈ ప్రాంతాలలో ఊంఒ కు బలమైన పట్టు ఉంది. మాంఝీ కోడలు దీపా మాంఝీ ఇమామ్‌గంజ్ నుంచి, ఆయన వదిన జ్యోతి మాంఝీ బారాచట్టి నుంచి పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి ఔఆంలో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంపై పార్టీ ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఎన్నికల్లో సాధించే స్థానాలతో భవిష్యత్ రాజకీయాల్లో గొప్ప పాత్ర పోషించవచ్చని పార్టీ ఆశిస్తోంది. రెండవ దశ ఓటింగ్ వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నికి రాజకీయంగా కీలకమైనదిగా భావిస్తున్నారు. సాహ్నికి మహా కూటమి ఉప ముఖ్యమంత్రి పదవిని హామీ ఇచ్చింది. కాబట్టి ఆయన పార్టీ పనితీరు ఈ స్థానాన్ని దక్కించుకునే అవకాశాల తో నేరుగా ముడిపడి ఉందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. వీఐపీ దాదాపు 15 స్థానాల్లో పోటీ చేస్తోంది. సాహ్ని మొదట్లో 40 నుంచి 50 సీట్లు డిమాండ్ చేశారు. పార్టీకి నిషాద్ కమ్యూనిటీలో గణనీయమైన పట్టు ఉంది, సాహ్ని ఎక్కువగా ఈ ఓటు బ్యాంకుపై ఆధారపడుతున్నారు. బీహార్ జనాభాలో 36 శాతం మంది అత్యంత వెనుకబడిన తరగతులు (ఇఃఅ) కు చెందినవారు. ఈ సమాజంలో సాహ్ని పార్టీ తన పట్టును బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. రెండవ దశలో ÷ఎఖ బాగా పనిచేస్తే, మహా కూటమిలో దాని స్థానం, భవిష్యత్తులో పోటీ చేసే స్థానాల సంఖ్య మరింత బలపడతాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రెండో దశ ఉపేంద్ర కుష్వాహా రాష్ట్రీయ లోక్ మోర్చాకు కూడా కీలకం. ఖీఒఓ ఆరు సీట్లలో పోటీ చేస్తోంది, వాస్తవానికి ఈసారి పార్టీ ప్రభావం అది గెలిచే సీట్ల సంఖ్య కంటే దాని ఓట్ల విభజన సామర్థ్యాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉపేంద్ర కుష్వాహా కోయరి (కుష్వాహా) కమ్యూనిటీకి చెందిన ప్రముఖ నాయకుడు. ఆయన మద్దతు అనేక నియోజకవర్గాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించవచ్చని అంటున్నారు. కుష్వాహా భార్య స్నేహలత ససారాం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె విజయం లేదా ఓటమి పార్టీ నైతికతను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. ఔఆంలో కుష్వాహా పాత్ర ఈ దశ ఫలితాలపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీహార్ ఎన్నికలలో రెండవ దశ అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఎంఐఎం కి కూడా చాలా కీలకం. ముఖ్యంగా సీమాంచల్ ప్రాంతంలో ంఎఓఎఓ కిషన్‌గంజ్, అరారియా, పూర్ణియా వంటి ముస్లింలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. 2020 ఎన్నికలలో ఈ పార్టీ బీహార్‌లో ఐదు సీట్లను గెలుచుకుంది, ఇప్పుడు ఆ ప్రదర్శనను పునరావృతం చేయాలని యోచిస్తుంది. ఎంఐఎం ముస్లిం ఓట్లను ఏకీకృతం చేసి రాష్ట్రంలో తనను తాను ప్రధాన శక్తిగా నిలబెట్టుకోవాలని చూస్తోంది. పార్టీ వ్యూహం అభివృద్ధి, విద్య, అణగారిన వర్గాల సాధికారతపై దృష్టి పెట్టింది. సీమాంచల్‌లో ఎంఐఎం పనితీరు భవిష్యత్తులో బీహార్ రాజకీయాల్లో పార్టీ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకోగలదా లేదా అనేది నిర్ణయిస్తుంది. రెండవ దశ ఓటింగ్ ఈ పార్టీల మనుగడకు ముడిపడి ఉన్నాయి. ఊంఒ, ÷ఎఖ వంటి పార్టీలు పొత్తులలో తమ స్థానాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, పలుపార్టీలు తమ స్వతంత్ర గుర్తింపు, రాజకీయ ప్రభావాన్ని నొక్కి చెప్పడానికి చూస్తున్నాయి. వాస్తవానికి ఈ ఫలితాలు బీహార్ రాజకీయాల్లో పైన పేర్కొన్న పార్టీలు పోషించే రాజకీయమైన పాత్రను నిర్ణయిస్తాయి.



## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

- అందెశ్రీ మృతికి సిఎం రేవంత్ తీవ్ర సంతాపం
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 10 :** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భం గా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ.. ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు.



## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

### అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం

**న్యూఢిల్లీ, నవంబర్ 10 :** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. అందెశ్రీ మృతి మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటన్నారు. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు అందెశ్రీ గొంతుకగా నిలిచారని అన్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ ప్రధాన మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. కాగా.. ప్రముఖ కవి అందెశ్రీ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఇంట్లో కుప్పకూలి పడిపోయిన ఆయనను కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. ఆయన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల రాజకీయ నేతలు, సాహితీ వేత్తలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

## వైద్యుల నిర్లక్ష్యం..
### నల్గొండ వినియోగదారుల ఫోరం సంచలన తీర్పు

**నల్గొండ :** నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యానికి నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరం బిగ్ షాక్ ఇచ్చింది. ఓ మహిళకు నిర్లక్ష్యంగా వైద్యం చేసి, ఆమె ప్రాణాలు బలిగొన్న కేసులో బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని ఆదేశించింది. నెల రోజుల్లో ఆ డబ్బు చెల్లించకపోతే 9శాతం వడ్డీతో ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన స్వాతిని 2018 జులై 9న డెలివరీ కోసం కుటుంబ సభ్యులు నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. జులై 13 రాత్రి ఆమెకు సర్జరీ చేసిన వైద్యులు.. రెండు సార్లు మత్తు మందు ఇవ్వడంతో వైద్యం వికటించి.. 14న స్వాతి మృతి చెందారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు వైద్యులు సినిమా రేంజ్‌లో సీన్ క్రియేట్ చేసి.. తమ తప్పులేదని నిరూపించుకునేందుకు ప్రయత్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయగా.. పలుమార్లు విచారణ చేపట్టిన ఫోరం తాజాగా తీర్పు వెలురించింది. బాధితుల తరఫున ప్రముఖ న్యాయవాది మేరెడ్డి నర్సింహారెడ్డి వాదనలు వినిపించారు.

## పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పణలో
# జాగ్రత్తలు పాటించాలి

### సైబర్ మోసాల గురించి హెచ్చరిక

**హైదరాబాద్, నవంబర్ 10 :** పింఛనుదారులు తమ వార్షిక డిజిటల్ జీవన ప్రమాణ పత్రం లైఫ్ సర్టిఫికెట్ సమర్పణలో జాగ్రత్తలు పాటించాలని కేంద్ర ప్రభుత్వ పింఛను, పింఛనర్ల సంక్షేమ విభాగం సూచించింది. నవంబర్ 1 నుంచి 30 వరకు జరుగుతున్న 'డీఎల్‌సీ క్యాంపెయిన్ 4.0'లో భాగంగా లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ కొనసాగుతోంది. ఈ పక్రియలో సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం తెలిపింది. ఇటీవల హైదరాబాద్‌లోని బర్కత్‌పురలో నివసించే విశ్రాంత ఉద్యోగి ఇలానే సైబర్ మోసానికి గురయ్యారు. లైఫ్ సర్టిఫికెట్ కోసం 'ఏపీకే' ఫైల్ పంపించి, ఇన్‌స్టాల్ చేయించిన సైబర్ నేరగాడు బాధితుడి ఖాతా నుంచి రూ.12.99 లక్షలు కొట్టేశాడు. ఈ నేపథ్యంలో పింఛన్‌దారులు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా సూచనలను కేంద్రం విడుదల చేసింది. జీవన్ ప్రమాణ్ పత్రాన్ని అధికారిక వెబ్‌సైట్, పోస్టాఫీస్ యాప్ లేదా ఆధార్ ఫేస్ ఆర్‌డీ యాప్ ద్వారా మాత్రమే సమర్పించాలి. గుర్తు తెలియని ఏజెంట్లు లేదా అనధికారిక యాప్‌ల ద్వారా వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు. ఆధార్ నంబర్, ఓటీపీ, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పీపీఓ నంబర్, మొబైల్ నంబర్‌ను ఎప్పుడూ అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించింది. ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా పాస్‌వర్డ్, ఓటీపీ, బ్యాంక్ పిన్ వంటి వివరాలు అడగవు. ప్రభుత్వం పేరిట వచ్చే ఈమెయిళ్లు, మెసేజ్‌లను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలి. ఫోన్‌లు, కంప్యూటర్లు తాజా సెక్యూరిటీ ప్యాచ్‌లు, యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌లతో అప్‌డేట్ చేయాలి. లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ సమయంలో సురక్షితమైన వైఫై లేదా మొబైల్ నెట్‌వర్క్ ఉపయోగించండని అన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు వార్షిక జీవిత ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లయితే అక్టోబర్ 1 నుంచే సమర్పణకు అనుమతి ఉంది. దీనిని సబ్మిట్ చేసిన తర్వాతే పెన్షన్ పంపిణీ చేసే ఏజెన్సీలు పెన్షన్‌ను బ్యాంక్ అకౌంట్‌లో వేస్తాయి. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పీపీఓ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్, పెన్షన్ ఇష్యూ చేసే అథారిటీ పేరు వంటి వివరాల్ని సిద్ధం చేసుకోవాలి.




## కేపీసీ ప్రాజెక్టు సంస్థలో జీఎస్టీ అధికారుల సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 10 :** నగరంలోని పంజాగుట్ట, బేగంపేటలో ఉన్న కేపీసీ ప్రాజెక్టు సంస్థకు చెందిన కార్యాలయాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి జీఎస్టీ అధికారుల సోదాలు కొనసాగాయి. ఏడు బృందాలుగా విడిపోయి తనిఖీలు చేస్తున్నారు. ఈ సంస్థ వ్యాపార లావాదేవీలు, జీఎస్టీ చెల్లింపులకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వాణిజ్య పన్నుల కమిషనర్ రఘునందన్‌రావు ఆదేశాలతో అధికారులు సోదాలు చేపట్టారు. అర్ధరాత్రి వరకు తనిఖీలు కొనసాగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## రిజర్వేషన్ల సాధనకు 'హలో బీసీ.. చలో దిల్లీ'

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో తీవ్రతరం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. సోమవారం బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బానాల అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడు తూ.. చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం నిర్వహించనున్న 'హలో బీసీ.. చలో దిల్లీ' కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 10న దిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో బీసీ డిమాండ్లపై నిర్వహిస్తున్న సదస్సులో తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు పాల్గొంటారన్నారు. ఓబీసీ ప్రధానిగా ఉన్న ఈ సమయంలోనే బీసీ హక్కులను సాధించుకోవాలన్నారు.



## డీప్‌ఫేక్ సమస్యలపై సిజెఐ ఆందోళన

### అప్రమత్తంగా ఉండాలని న్యాయవాదులకు హెచ్చరిక

**న్యూఢిల్లీ,నవంబర్10 :** ఆధునిక సాంకేతిక యుగంలో చాలా మంది డీప్‌ఫేక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి దీని ద్వారా సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ డీప్‌ఫేక్ ఫొటోలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏఐ దుర్వినియోగం న్యాయవ్యవస్థపై కూడా పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదుల మార్ఫింగ్ చిత్రాలు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏఐ దుర్వినియోగం విషయంలో న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఏఐకి, జెన్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని..జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి వస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీని వల్ల న్యాయ వ్యవస్థలో అస్పష్టత నెలకొంటుందని.. కాబట్టి న్యాయ సంస్థలలో జనరేటివ్ ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం సోషల్ మీడియాలో తమ డీప్ ఫేక్ ఫొటోలు కూడా ఉండడం చూసి ఆందోళనకు గురైనట్లు పేర్కొంది. ఈ కేసుపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఏఐ అనేది మనిషి మెదడు లాగా ఆలోచించి, నేర్చుకుని, సమస్యలు పరిష్కరించే టెక్నాలజీ. కానీ జనరేటివ్ ఏఐ కేవలం మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాకుండా కొత్త విషయాలను సృష్టిస్తుంది. దానికి ఒక్క మాట చెప్పగానే ఎటువంటి సమాచారం ఇవ్వకపోయినా కథలు రాస్తుంది. ఫోటోలు, వీడియోలు రూపొందిస్తుంది. పాటలు కంపోజ్ చేస్తుంది. ఎటువంటి కొత్త విషయాలనైనా సొంతంగా సృష్టించ గలుగుతుంది.



## సాహితీ లోకానికి తీరని లోటు

### అందెశ్రీ మృతి పట్ల హరీశ్‌రావు సంతాపం

**హైదరాబాద్, నవంబర్ 10 :** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపట్ల సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత మృతి చాలా బాధాకరమన్నారు. తెలంగాణ సాహితీ లోకానికి, రాష్ట్రానికి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణంపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా మహోన్నతమైన పాత్రను నిర్వర్తించారు. అంతేకాకుండా తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా తెలంగాణ 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారానికి అందెశ్రీని ప్రతిపాదించింది. 'మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు', తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అందెశ్రీ మృతి పట్ల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతాపం వ్యక్తం చేశారు. సాహితీ వనంలో మహా వటవృక్షం కూలిందన్నారు. అందెశ్రీ మరణం పట్ల మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కేంద్ర మంత్రి బండి సంజయ్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌండ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణం పట్ల మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజలు గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించారని చెప్పారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆయన సాహితీ సంపద, జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గెండెల్లో చిరస్మరణీయంగా ఉండి పోతారని చెప్పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అందెశ్రీ మృతితో రేబర్తిలో విషాదఛాయలు

**సిద్దిపేట, నవంబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజా కవి, గాయకుడు డాక్టర్ అందెశ్రీ గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. అందెశ్రీ((64)) మృతితో ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రేబర్తి గ్రామానికి చెందిన అందే బొడ్డయ్య, ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కూతురు, వీరిలో ఒకరు అందె ఎల్లయ్య. చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. తన తండ్రి బుడ్డయ్య గ్రామానికి చెందిన జక్కిరెడ్డి మల్లారెడ్డికి పశువుల కాపరిగా జీతం ఉంచాడు. అక్కడ నుండి అదే గ్రామానికి చెందిన ఎండీ మునీర్ వద్ద కూడా అందెశ్రీ పశువుల కాపరిగా జీతం ఉన్నాడు. జీతం చేస్తూనే మేస్త్రి పని నేర్చుకొని నిజామాబాద్ జిల్లాకు వలస కూలిగా వెళ్లి అక్కడ పనిచేశాడు. 1980 సంవత్సరంలో తిరిగి రేబర్తి గ్రామానికి వచ్చి అక్కడనుండి చేర్యాల ప్రాంతానికి మేస్త్రి పని చేశాడు. నాడు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ చేర్యాలలో పాటలు, సాహిత్య పోటీలు నిర్వహించడంతో ఆ పోటీలలో మొట్టమొదటగా పాల్గొని మొదటి బహుమతి పొందాడు. 1987లో రేబర్తి సొసైటీ డైరెక్టర్‌గా గెలుపొందాడు. చేర్యాల మండలం బండపల్లి గ్రామానికి చెందిన మల్లవ్వ తో వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నాడు.

# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?




**బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్టాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు.**

బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు.

అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ది పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు.

అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గ చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు.ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలిసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

# అందెశ్రీ మృతికి మంత్రుల సంతాపం

**హైదరాబాద్, నవంబర్ 10 :** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై తెలంగాణ మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం



సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర దిగ్బాం÷-రతి వ్యక్తం చేశారు. తనకు అత్యంత ఆప్తుడని.. ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని తెలిపారు. అందెశ్రీ పాటతో తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెబుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైనదని ఉద్ఘాటించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి వాకిటి శ్రీహరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# అందెశ్రీ మరణం తీరనిలోటు

## భౌతిక కాయం వద్ద కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాళి

**హైదరాబాద్, నవంబర్ 10 :** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాల పై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారని తెలిపారు. అందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పుకొచ్చారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి



పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారని వివరించారు. దురదృష్టవశాత్తూ ఆ పుస్తకం పూర్తి కాకుండానే వారు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంటే అందెశ్రీకి ఎంతో అభిమానం ఉందని తెలిపారు. చాలా పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆయన వచ్చారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, ప్రజల హృదయాలను గెలుచుకున్నారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలని, ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రతి క్షణం అందెశ్రీ ఆలోచించేవారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



# మరోమారు పెరిగిన బంగారం ధరలు

## 24 క్యారెట్ల ధర రూ.1,23,220కి చేరిక

**హైదరాబాద్, నవంబర్ 10 :** ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర సోమవారం మళ్లీ పెరిగిం ది. తీసుకుంది. 10వతేదీ ఉదయం 9 గంటల తర్వాత బంగారం ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 220కి చేరింది. గతంతో పోల్చుకుంటే దాదాపు రూ.1200 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 11, 950కి చేరింది. నిన్నటి తో పోల్చుకుంటే దాదాపు రూ.1100 పెరిగింది.ఇటీవల ధర బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగు దలకు కారణంగా కనిపిస్తోంది. ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 370కి చేరుకో గా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.1,13, 100కి చేరుకుంది.ఇక వెండి ధరల్లో కూడా భారీ పెరుగుదల నమోదైంది. కేజీకి 2,500 రూపాయల మేర వెండి ధర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1,67,000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,55,000గా ఉంది. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి.

# గ్రూప్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

## నేటి నుంచి తెలుగువర్సిటీలో ప్రక్రియ

**హైదరాబాద్, నవంబర్ 10 :** గ్రూప్-3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను టీజీపీఎస్సీ పరిశీలించనుంది. మంగళవారం నుంచి హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనుంది. ఈ పక్రియ నవంబర్ 26 వరకు కొనసాగ నుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరిశీలన జరుగనుందని టీజీపీఎస్సీ వెల్లడిం చింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు 2 జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకు రావాల్సి ఉంటుంది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థు ల హాల్‌టికెట్ నంబర్ల జాబితాను టీజీపీఎస్సీ ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచింది. వెరిఫికేషన్‌కు ఏ రోజు, ఏ షెడ్యూల్‌లో హాజరు కావా లనే పూర్తి వివరాలను అందుబాటులో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ప్రియాంక వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలని సూచించారు. కాగా, కమిషన్ పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి పక్రియకు పరిగణించబడదని స్పష్టం చేశా రు. వెరిఫికేషన్‌కు హాజరైన వారికి సంబంధించి ఏవైనా పెండిం గ్‌లో ఉన్న పత్రాలు ఉంటే, వాటిని నవంబర్ 29 సాయంత్రం 5గంటల తర్వాత అంగీకరించబడవని వెల్లడించారు.

# ఉగ్రమూక గుట్టురట్టు..

- ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం
- 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం
- హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్
- పలువురు ఉగ్రవాదుల అరెస్ట్..వారిలో నలుగురు డాక్టర్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 10 :** దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఉగ్రనిరోధక చర్యల్లో జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ విజయం సాధించారు. హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం.. అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పోరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని.. జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో



సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన నిధులు సేకరించారు. వ్యక్తుల్లో తీవ్రవాద భావజాలాన్ని ప్రేరేపించి ఉగ్రసంస్థల్లో చేర్పించడం, లాజిస్టిక్స్ ఏర్పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు ఐఈడీల తయారీకి అవసరమైన పదార్థాల సేకరణలో పాల్గొన్నట్లు గుర్తించాం. ఈ కార్యకలాపాల సమన్వయం కోసం నిందితులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్లను ఉపయోగించారని పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఉగ్ర పోస్టర్లు అంటించిన డాక్టర్‌ను విచారిస్తే భారీ ఆయుధ డంప్ వెలుగులోకి.. వచ్చింది. అరెస్టైన వైద్యుల్లో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంకు చెందిన డా.ఆదిల్, పుల్వామాకు చెందిన డా.ముజమ్మిల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డా.షాహీన్ ఉన్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్ అహ్మద్ అద్దె నివాసంలో పోలీసులు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇతడు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో బోధకుడిగా పనిచేస్తున్నాడు. శ్రీనగర్‌లో జైషే మమహ్మద్ పోస్టర్లు వేసిన కేసులోనూ వాంటెడ్‌గా ఉన్నాడు. ఇతడిని అరెస్టు చేసినట్లు అంతకుముందు ఫరీదాబాద్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. మరోవైపు.. షాహీన్ కారులో ఓ ఏకే-47 రైఫిల్ లభ్యమైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఆయా ప్రాంతాలతోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్‌లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించాం. ఈ క్రమంలోనే మరికొంతమంది నిందితుల పాత్ర బయటపడింది. వారినీ అరెస్టు చేస్తాం. ఇప్పటివరకు ఓ చైనీస్ స్టార్, బెరెట్టా పిస్టల్స్, ఏకే 56, ఏకే క్రింకోవ్ రైఫిళ్లు, 2,900 కిలోల ఐఈడి తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. నిధులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి తెలిపారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనగర్‌లో అక్టోబర్ 27న జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు మద్దతుగా పలు పోస్టర్లు వెలిశాయి. వీటిని కశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ వేసినట్టు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు పసిగట్టారు. సదరు వ్యక్తి ఉత్తర్ ప్రదేశ్ సహరాన్‌పుర్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్యుడిగా సేవలందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అతణ్ని గతవారం అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిందితుడు గతేడాది అక్టోబర్ ముందువరకూ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధులు నిర్వర్తించాడని, అక్కడ అతని లాకర్‌ను తనిఖీ చేయగా ఒక రైఫిల్ దొరికిందని తెలిపారు. అతను ఇచ్చిన సమాచారం ప్రకారమే ఫరిదాబాద్‌లో ఈ రికవరీ జరిగినట్టు వెల్లడించారు. నిందితుడు రాథర్ చెప్పిన ప్రకారం.. ముజామ్మిల్ షకీల్ అనే మరో డాక్టర్ వద్ద కూడా పేలుడు పదార్థాలు, ఆయుధ సామాగ్రి నిల్వ ఉన్నట్టు తేలింది. దీంతో పుల్వామాకు చెందిన షీకల్‌నూ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు ఫరిదాబాద్‌లోని ఆల్-ఫలాహ్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈ ఘటనకు సంబంధించి ఓ మహిళా వైద్యురాలి కారులో ఒక రైఫిల్, పిస్టల్ బయటపడ్డాయి. ఆమె మందుగుండు సామాగ్రిని నిల్వచేసేందుకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారులు.. ఆమెపై విచారణ చేపట్టారు.



## పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లు

**మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి**

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** పేదల సొంతింటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని జూపెడ గ్రామంలో మేకరబోయిన మల్లయ్యకు తొలివిడతలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి దర్వాజా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే,ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు.ఇల్లు అవసరమైన ప్రతి పేదవాడి కల నెరవేర్చే వరకు ఇందిరమ్మ ప్రభుత్వం వెనుకడుగు వేయదని చెప్పారు.తొలి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని బాధపడొద్దని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అర్హులందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తారని వెల్లడించారు.ఇంటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి,సంతోషంగా గృహ ప్రవేశం చేయాలని నరేందర్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ లబ్ధిదారుడు మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## అందెశ్రీ మరణంతో తెలంగాణ పాట మూగబోయింది

**బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** జై బోలో తెలంగాణ గళగర్జనల జడివాన అంటూ తెలంగాణ వాణిని వినిపించిన రచయిత,కవి అందెశ్రీ మరణంతో తెలంగాణ పాట మూగబోయిందని నేలకొండపల్లి బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు.మండల కేంద్రంలో సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ జీవితం ఎంతోమందికి స్ఫూర్తిధాయకమని,పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించి మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు.జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వం గుర్తించిందని కొనియాడారు.తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ రచనలు ప్రజల్లో చైతన్యాన్ని నింపాయని,ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ,నాయకులు సయ్యద్ మోహినూద్దీన్,పిట్టల సూరిబాబు,గుండెపోంగు క్రాంతి,గడ్డం వెంకటేశ్వర్లు,బానోత్ శ్రీనివాసరావు,సూరేపల్లి ప్రసాద్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కష్టకాలంలో అండగా నిలిచే నాయకుడు మంత్రి పొంగులేటి

**మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్**

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ప్రజల కష్టకాలంలో అండగా నిలిచే ఏకైక నాయకుడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ అన్నారు.మండలంలోని మేడిదపల్లిలో మోర రంగమ్మ రెడ్డి,తిరుమలాయపాలెం కొలిచలం నాగేశ్వరావు,గోల్ తండాలో జర్పుల చంద్రు పలు కారణాలతో మరణించారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుల భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా పొంగులేటి శ్రీనన్న ఉన్నారని మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్,మోర చంద్రారెడ్డి,విజయపాల్ రెడ్డి,మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఉప సిరిగద్దె ఉపేందర్,మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్, గొల్ల లింగయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దీన్,మద్దికుంట్ల రామిరెడ్డి,వరిగడ్డి సాగర్,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి స్వర్ణకుమారి

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ స్వర్ణ కుమారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సివిల్ సర్జన్ ప్రమోషన్లలో డాక్టర్ స్వర్ణ కుమారి వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమించడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పదవి ఇన్చార్జిలతో కొనసాగించడం జరిగింది. ఇప్పుడు రెగ్యులర్ డిఎంహెచ్ఓగా డాక్టర్ స్వర్ణ కుమారిని నియమించడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది, ఇంచార్జ్ డిఎంహెచ్ ఓ డాక్టర్ పవిత్ర డాక్టర్ స్వర్ణ కుమారికి స్వాగతం పలికి పూల గుచ్చము శాలువతో సత్కరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్లను కలిసి పుష్పగుచ్చం అందించడం జరిగినది. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందించరు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డ... పోచారం మున్సిపాలిటీ

- అరుంధతి కాలనీలో ఇష్టారీతిన అక్రమ నిర్మాణాలు
- రెండంతస్తులకు పర్మిషన్ తీసుకొని ఏకంగా నాలుగు ఐదు అంతస్తుల నిర్మాణం
- ముడుపులు అందుకుని చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం..?
- కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్న స్థానిక ప్రజానీకం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టించి జేబులు నింపుకుంటున్న అధికారులు..?
- అక్రమ నిర్మాణాలన్నీ కమర్షియల్ (హాస్టల్) కట్టడాలే కావడం గమన్వారం
- నెలవారీగా లక్షలాది రూపాయలు అద్దెపుచ్చుకొని మొక్కుబడిగా ఆస్తి పన్ను కడుతున్న అక్రమ నిర్మాణాల దారులు







**పోచారం, రాజముద్ర న్యూస్:** ఎక్కడ చూసినా... ఏముంది గర్వకారణం అన్ని ఆకాశ హర్మ్యాలను తలపిస్తూ అక్రమ నిర్మాణాలే కదా... అన్నట్లు పోచారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని నాలుగు నుండి ఐదు అంతస్తుల వరకు నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంత జరిగినా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడమే లేదు. సాధారణ ప్రజలకు ఉన్న సోయి అధికారులకు లేకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ నిర్మాణదారుల పై కఠిన చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. అక్రమ నిర్మాణాలు చేసి హాస్టల్స్ కు లక్షలాది రూపాయలకు అద్దెకి ఇస్తూ ప్రభుత్వానికి మాత్రం మొక్కుబడిగా ఆస్తి పన్ను చెల్లిస్తూ జేబులు నింపుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు చేసిన తర్వాత కనీసం భవనాన్ని రీ అసెస్మెంట్ కూడా చేయకపోవడం వెనుక అధికారుల ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావట్లేదు. అధికారులు ముడుపులు తీసుకొని చోద్యం చూస్తున్నారా...? అనే అనుమానం రేకెత్తిస్తుందని ప్రజలు బహిరంగంగానే గుసగుసలాడుతున్నారు. సామాన్య ప్రజలు 100 గజాలలో జి ప్లస్ వన్ నిర్మాణం చేస్తుంటే పలుమార్లు అధికారులు, సిబ్బంది ప్రభుత్వ అనుమతి ఉందా... సెట్ బ్యాక్ లు ఉన్నాయా... ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా... అని ఆరా తీస్తూ అనుమతి పత్రాలు సేకరిస్తారు. కానీ రెండంతస్తులకు అనుమతి పొంది బహుళ అంతస్తుల నిర్మాణం చేస్తుంటే మాత్రం ముఖం చాటేసినట్లుగా అటువైపు కన్నెత్తి కూడా చూడరు. ఇదేమిటని ప్రజలు ప్రశ్నిస్తే దాటవేసే ధోరణి కనబడుతుండటం... అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం ... అక్రమ నిర్మాణాల దారులు బరితెగించి అంతస్తులపై అంతస్తులు నిర్మిస్తుండటం పరిపాటిగా మారింది. అరుంధతి కాలనీ, చౌదరి గూడ, జోడిమెట్ల, వెంకటాపూర్, పలు ప్రాంతాలలో ఎక్కడ చూసినా నాలుగు ఐదు అంతస్తుల భవనాలు దర్శనమిస్తాయి. మెయిన్ రోడ్డుకు ఇరుప్రక్కల బహులంతస్తుల నిర్మాణాలు జరుగుతున్న అధికారులకు మాత్రం ఇవేమీ కనబడుటలేదు. ఇదేవిధంగా కొనసాగితే రెండు మూడు రోజులలో పూర్తి ఆధారాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని... అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సైబర్ క్రైమ్ నేరాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి

**డిజిపి శివధర్ రెడ్డి**

- మేడిపల్లి నూతన రాచకొండ కమీషనరేట్‌లో సిటీ ట్రైనింగ్ సెంటర్
- భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిజిపి శివధర్ రెడ్డి
- నూతన టెక్నాలజీతో క్లాస్ ల నిర్వాహణ




**మేడిపల్లి, రాజముద్ర న్యూస్ :** ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో నేరాలను అరికట్టేందుకు, సైబర్ క్రైమ్ నేరాలను తగ్గించేందుకు ప్రత్యేకంగా ట్రైనింగ్ సెంటర్లు ఎంతగానో అవసరమని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం మేడిపల్లి నూతన రాచకొండ కమిషనరేట్ ప్రాంగణంలో సిటీ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణానికి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి భూమి పూజలో పాల్గొని శిలాఫలకాన్ని



ఆవిష్కరించారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... క్రైమ్ లలో నూతన టెక్నాలజీతో దొంగలు వ్యవహరిస్తున్నారని వారికి కళ్లెం వేయడానికి అన్ని సదుపాయాలతో సిటి ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ చైర్మన్ మురళీకృష్ణ సహకారంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా సుమారు నాలుగు కోట్ల రూపాయలతో సిటీ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నారు..రాచకొండ కమిషనరేట్ గా అవతరించి పది సంవత్సరాలు కావస్తున్నా పూర్తిస్థాయి పరిపాలన భవనం, ట్రైనింగ్ సెంటర్ లేకపోవడం కొంత లోపంగానే ఉందని అలాంటి సమస్య త్వరలోనే తీరి ప్రజలకు ట్రైనింగ్ సెంటర్ అందుబాటులోకి రానుందని అన్నారు.మరో ముఖ్య అంశం ఏంటంటే సైబర్ క్రైమ్ తో పాటు ప్రజలు సాఫీగా జీవించాలంటే రోడ్ సేఫ్టీ చాల అవసరమని సెల్ ఫోన్ వాడుతూ రోడ్డులో ప్రయాణిస్తూన్నారని, అలాగే ఇష్టారాజ్యంగా రాంగ్ రూట్లలో వెళ్లడం ప్రమాదకరంగా మారిందని అన్నారు. వీటన్నింటని నియంత్రించాలంటే రెండు మూడు డిపార్ట్మెంట్లు కలిసి చేస్తే తప్ప నియంత్రించలేమని అన్నారు. ప్రజల సహకారం, అవగాహనతోనే సాధ్యమైతుందని సూచించారు. గతంలో దొంగతనాలు చేయాలంటే రెక్కి నిర్వహించి ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగతనాలకు పాల్పడేవారని నేడు ఇంట్లో కూర్చొని ఒక ఓటిపి, ఫ్రాడ్ లింక్ లు పంపి మన అకౌంట్లో నుండి డబ్బులు కాజేస్తున్నారని వీటిని నియత్రించడంలో కొంతవరకు తెలంగాణ పోలీసులు దేశంలోనే నంబర్ వన్ గా నిలుస్తున్నారని పోలీసులకు ఇంకా మరింతా శిక్షణ ఇచ్చి పూర్తి స్థాయిలో సైబర్ క్రైమ్ ను అరికట్టడానికి సిటి ట్రైనింగ్ సెంటర్లు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ లాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ మదు బాబు, హెచ్.ఆర్.జి.ఎం సుబ్బారావు, డిసిపిలు, ఎసిపిలతో పాటు పోలీస్ అదికారులు పాల్గొన్నారు.

## ఈ.వి.ఎం.గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** ప్రతీ నెల తనిఖీలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమీపం లో ఈవియం గోదాం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి సిసి కెమెరాలను పరిశీలించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు .





## గంజాయి పట్టివేత ముగ్గురు వ్యక్తులు రిమాండ్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తులను తిరుమలాయపాలెం పోలీసులు అరెస్టు చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రంలోని సంత రోడ్ లో ఎస్సై కూచిపూడి జగదీష్ సోమవారం తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా సుబ్లేడు నుండి ఖమ్మం వైపు వెళుతున్న ఆటోను తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనపడ్డారు.వెంటనే ఆటోను తనిఖీ చేయగా 100 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్ దొరికింది.వారిని విచారించగా మేడిదపల్లి గ్రామానికి చెందిన గుంజ మహేష్, ధమ్మాయిగూడెం గ్రామానికి చెందిన పప్పుల కళ్యాణ్ గా నిర్ధారించి వారి వద్ద నుండి 100 గ్రాముల ఎండు గంజాయి,ఒక ఆటో,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి ఎవరు విక్రయించారు..ఎక్కడ నుండి తీసుకుని వస్తున్నారని అడుగగా సుబ్లేడు గ్రామానికి చెందిన పోలెపొంగు ఉపేందర్ అని తెలిపినారు.దీంతో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.ఈ సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు విక్రయించడం,సేవించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరస్వామి, ప్రసాద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దాసరి వెంకన్న,రజిని దంపతుల కుమార్తె లావణ్య వంశీకృష్ణ వివాహ నిశ్చయ తాంబూలాలు కార్యక్రమానికి సోమవారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై కాబోయే వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అనంతరం పెరికసింగారం మాజీ సర్పంచ్ వాసంశెట్టి నరసింహయ్య భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్,నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ సర్పంచ్‌లు బానోత్ కిషన్ నాయక్,రాయవరపు స్వాతి,రమేష్,కుంభం కిరణ్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోపే రాము,దాసరి బాలకృష్ణ,వడ్త్యా సైదులు, శీలం శంకర్,బక్కతట్ల ఉప్పయ్య, బొల్లికొండ వెంకన్న, మక్కపల్లి రామకృష్ణ,యాకుబ్ పాషా,నరసయ్య బారి రమేష్,జగిత్య నాయక్,వడ్త్యా రాజేష్,తదితరులు పాల్గొన్నారు



# 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

## షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా

**వాషింగ్టన్, నవంబర్ 10 :** అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.



# కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

- ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు
- హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు

**కొచ్చి, నవంబర్ 10 :** కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించి నట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.



# మాల్దీవుల్లో ఎయిర్‌పోర్ట్ ప్రారంభం

## పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ :** భారత్ అందించిన రుణ సహాయంతో మాల్దీవుల్లో హనిమాధూ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించారు. దానిని ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు, భారత పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. ప్రపంచంతో అనుసంధానం అయ్యేందుకు, దేశ శ్రేయస్సుకు ఇదొక గేట్‌వే అని ముయిజ్జు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇది ఒక ఎయిర్‌పోర్ట్ మాత్రమే కాదని, ఆర్థిక పరివర్తనకు ఒక చిహ్నమని అభివర్ణించారు. ఇది ఆర్థిక వ్యవస్థకు, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అందించిన లైన్ ఆఫ్ క్రెడిట్ సహకారంతో మాల్దీవుల్లో ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మితమైంది. ఆదివారం రాత్రి జరిగిన ప్రారంభ కార్యక్రమానికి కేంద్రప్రభుత్వం తరఫున రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. భారత్-మాల్దీవుల సంబంధాలు 60 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా.. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం అవుతున్నాయనేందుకు ఈ ఎయిర్‌పోర్ట్ ఒక చిహ్నమని ముయిజ్జు పేర్కొన్నారు. దీనిపై మాల్దీవుల్లోని భారత హైకమిషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. "పురోగతి, శ్రేయస్సుకు ఇదొక చిహ్నం. పొరుగు వారికి తొలి ప్రాధాన్యం, మహాసాగర్ విజన్‌లో భారతదేశ నిబద్ధతకు నిదర్శనం" అని రాసుకొచ్చింది. భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ గతంలో పేర్కొన్నారు. 'పొరుగుకే తొలి ప్రాధాన్యం' కింద ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందన్న ఆయన.. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద ఆర్థికసాయం కొనసాగిస్తామన్నారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు కూడా జరుగుతున్నాయి.

# 4వ డివిజన్‌లో అక్రమ నిర్మాణం

- నోటీసులతో సరిపెడుతున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- రెండంతస్తుల అనుమతితో నాలుగు అంతస్తుల నిర్మాణం
- ఈ అక్రమ నిర్మాణానికి ఆజ్యం పోస్తున్నది ఎవరు..?
- ఈ అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటారా...!
- అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు విఫలం
- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకొని కార్పొరేషన్ కు ఆదాయాన్ని రాబట్టాలి



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలు పాటించకుండా చేస్తున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు ఆక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోకుండా తాత్సారం చేస్తూ కాలం గడిపేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... పీర్జాదిగూడ నగర పరిధిలోని 4వ డివిజన్ లో గతంలో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తుకు అనుమతి పొంది నిర్మాణాన్ని చేపట్టారు. తదుపరి అదనంగా ఎలాంటి అనుమతి లేకుండా రెండు అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రజలు కడుతున్న ట్యాక్స్‌లను జీతాల రూపంలో తీసుకొని అక్రమ నిర్మాణాల పట్ల నిక్కచ్చిగా వ్యవహరించకపోవడం శోచనీయమన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఇంతమంది సిబ్బంది ఉన్న అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లకపోవడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపల్ అధికారుల పనితీరు చూస్తుంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని ముక్కున వేలేసుకుంటున్నారు సామాన్య ప్రజలు. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాల్సిన మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఏమి చేయలేక చేతులెత్తేసి నిస్సాహాయ స్థితిలో ఉన్నారనడానికి ఆక్రమ కట్టడాలే నిదర్శనం. ఏ డివిజన్లో చూసిన రెండు అంతస్తులకు పర్మిషన్ తీసుకొని అక్రమంగా రెండు, మూడు అంతస్తులు నిర్మిస్తున్నారు. అదేవిధంగా అక్రమంగా షెడ్లు, కమర్షియల్ షటర్లు, సెల్లార్లు, పాత నిర్మాణాలపై అదనంగా అక్రమ అంతస్తుల నిర్మాణం యదేచ్ఛగా జరుగుతూ ఉంది. ఇంత జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు కాలం గడిపేస్తున్నారని సామాన్య ప్రజలు గుసగుసలాడుతున్నారు. కేవలం ఒకటి, రెండు నోటీసులతో సరిపెడుతూ చేతులు దులుపుకుంటున్నారని మండిపడుతున్నారు. కార్పొరేషన్‌కు ఆదాయం వస్తే అభివృద్ధి చెందుతుందని కాలనీలన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తాయని అన్నారు. ఇవేమీ కాకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా అధికారులు పనిచేస్తూ జేబులు నింపుకుంటున్నారని విశ్వసనీయ సమాచార వర్గాల భోగట్ట, ఇప్పటికైనా మున్సివల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతు న్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిపై ఉక్కుపాదం మోపి "పీర్జాదిగూడ నగరానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

### అక్రమ నిర్మాణాలను సహించేది లేదు

**కమిషనర్ త్రిలేశ్వరరావు**

పీర్జాదిగూడ నగరంలో ఆక్రమ నిర్మాణాల విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కార్పొరేషన్ కు ఆదాయాన్ని రాబట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఏ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు జరిగినా సహించేది లేదని వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నోటీసులు కూడా జారీ చేస్తున్నామని కమిషనర్ త్రిలేశ్వరరావు తెలిపారు.

# దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ

## అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం




**వాషింగ్టన్, నవంబర్ 10 :** దక్షిణాఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరఫున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్యవాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరఫు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ ప్రమాణాలు పాటించకపోతే..

# కంపెనీలు మూసేయాల్సిందే..

## దగ్గుమందు మరణాలపై కేంద్రం అల్టిమేటం



**న్యూఢిల్లీ :** 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఆదేశించింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది. ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీ సంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది. భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గు మందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే.

# తల్లి, తమ్ముడిని కత్తితో నరికి చంపిన వ్యక్తి



**భీమవరం :** ఓ వ్యక్తి తన తల్లి, తమ్ముడిని దారుణంగా నరికి చంపాడు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం సుంకరపద్దయ్య వీధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గునుపూడి శ్రీనివాసరావుకు మానసిక స్థితి సరిగా లేదు. అతని తల్లి మహాలక్ష్మి (60), తమ్ముడు రవితేజ(33)తో కలిసి ఉంటున్నాడు. శ్రీనివాసరావుకు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఇంట్లోనే ఉంటున్నాడు. సోమవారం తెల్లవారుజామున ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా శ్రీనివాసరావు తల్లి, తమ్ముడిపై కత్తితో దాడి చేశాడు. వాళ్లు తప్పించుకునే ప్రయత్నం చేసేలోపు కిరాతకంగా నరకడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం ఓ గంట తర్వాత శ్రీనివాసరావే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు నిందితుడిని అదుపులోకి తీసుకొని వివరాలు సేకరిస్తున్నారు.



# భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్రలు

**న్యూఢిల్లీ:** భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాక్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, ట్రైనింగ్ సెంటర్లను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. భారత్-బంగ్లాదేశ్, భారత్- నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇవి మరింత వేగవంతమైనట్లు సమాచారం. ఉగ్రవాద శిక్షణ పొందేవారి కోసం బంగ్లా, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటుచేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. బంగ్లా, నేపాల్ సమీపంలోని భారత్‌కు చెందిన రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన పలువురు కార్యకర్తలను అరెస్టు చేసిన అనంతరం చేపట్టిన దర్యాప్తులో ఈ విషయాలు గుర్తించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టుల పైన కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. ఉగ్ర సంస్థలు లష్కరే తయ్యిబా, జైషే మహమ్మద్ నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. అల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపాయి. ఇందులోభాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాకు, నేపాల్‌కు నిరంతరం వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు కావాల్సిన నిధులను తుర్కియే అందిస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఇ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు తుర్కియే నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు తెలిపాయి.

# విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి : యోగి ఆదిత్యనాథ్



**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్‌లోని అన్ని విద్యాసంస్థల్లో ఇకపై వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు ప్రకటించారు. గోరఖ్‌పుర్‌లో 'ఏక్తా యాత్ర' పేరుతో నిర్వహించిన సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ గీతాలాపన చేయడం వల్ల విద్యార్థుల్లో చిన్నప్పటినుంచే దానిపై గౌరవం, దేశభక్తి ఏర్పడతాయన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నవంబర్ 7తో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. శుక్రవారం దిల్లీలో నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రమని అన్నారు. ఈ శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని.. భవిష్యత్తుకు సరికొత్త భరోసానిస్తుందని పేర్కొన్నారు.

# మళ్లీ లాభాల్లోకి సూచీలు






**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మూడు రోజుల వరుస నష్టాల అనంతరం నేడు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి సా నుకూల సంకేతాలకు తోడు ఐటీ, ఫార్మా స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీ లు రాణించాయి. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లతో పాటు మన మార్కెట్ సూచీలూ రాణించాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.2 లక్షల కోట్లు పెరిగి రూ.468 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,198.20 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,216. 28) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. రోజంతా కొనుగోళ్ల మద్దతుతో చివరి వరకు అదే ఒరవడి కొనసాగింది. చివరికి 319.07 పాయింట్ల లాభంతో 83,535.35 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82.05 పాయింట్ల లాభంతో 25, 574.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, టీఎంపీవీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.09 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4082 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## నెట్‌వర్క్‌లేని చోట చింతక్కర్లేదు..

### బీఎస్‌ఎన్‌ఎల్‌తో కలిసి జియో కొత్త ప్లాన్స్

ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో ఇంట్రా సర్కిల్ రోమింగ్ రీఛార్జి ప్లాన్లను తీసుకొచ్చింది. ఇందుకోసం ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ ఎల్‌తో జట్టుకట్టింది. జియో కవరేజీ లేని మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను వినియోగించుకోవడం ఈ ఇంట్రా సర్కిల్ రోమింగ్ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వినియోగదారుల కోసం ఈ ప్లాన్లను అందుబాటులోకి తెచ్చినట్లు జియో తెలిపింది. జియో మొత్తం రెండు ఇంట్రా సర్కిల్ రోమింగ్ ప్లాన్లను లాంచ్ చేసింది. 28 రోజుల వ్యాలిడిటీతో వస్తున్న ఈ ప్లాన్ల ధరలను రూ.396, రూ.196గా నిర్ణయించింది. రూ.396 ప్లాన్‌లో 10జీబీ డేటా, వెయ్యి నిమిషాల టాక్‌టైమ్, వెయ్యి ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. రూ.196 ప్లాన్‌తో 2జీబీ డేటా వెయ్యి నిమిషాల టాక్ టైమ్, వెయ్యి ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్లు కేవలం బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌పై మాత్రమే పనిచేస్తాయి. అంటే జియో సిగ్నల్ పూర్తిగా లేని సందర్భంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను ఎంచుకున్నప్పుడు మాత్రమే ఈ ప్లాన్లు పనిచేస్తాయి. మరికొన్ని చోట్ల ఈ రోమింగ్ సేవలను అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

#### ఏమిటీ ఐసీఆర్?

మారుమూల ప్రాంతాల్లోనే కాదు.. కొన్ని సందర్భాల్లో నగరాల్లో కూడా మొబైల్ సిగ్నల్ అందడం లేదు. మనం వినియోగిస్తున్న నెట్‌వర్క్ కాకుండా వేరే నెట్‌వర్క్ సిగ్నల్ ఉన్నా మనకు ఉపయోగం ఉండదు. ఈ సమస్యకు పరిష్కారంగా ఇంట్రా సర్కిల్ రోమింగ్ సదుపాయాన్ని టెలికాం విభాగం ఈ ఏడాది జనవరిలో ప్రకటించింది. దీని ద్వారా.. జియో, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ సొంత సెల్యులార్ టవర్ల రేంజ్‌లో లేనప్పటికీ.. ఇతర టెలికం నెట్‌వర్క్‌లను వినియోగించుకుని టెలికాం సేవలను పొందొచ్చు. డిజిటల్ భారత్ నిధి (డీబీఎన్) కింద ఏర్పాటైన టవర్ల ద్వారా ఈ సేవలు అందుతాయి. టెలికం యాక్ట్-2023 కింద భారత ప్రభుత్వం ఈ డీబీఎన్‌ను ఏర్పాటు చేసింది.



## రవీంద్ర జడేజా.. చెన్నై సూపర్‌కింగ్స్‌కే ఆడతాడు

### మాజీ క్రికెటర్ సురేశ్ రైనా

ఎంఎస్ ధోని.. ఐపీఎల్ 2026లో ఆడతాడని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా అన్నాడు. అలాగే ధోనిని చెన్నైసూపర్ కింగ్స్ రిటైన్ చేసుకుంటుందని వివరించాడు. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా కొనసాగుతాడని అతడు జోస్యం చెప్పాడు. అయితే రవీంద్ర జడేజాను చెన్నై సూపర్ కింగ్స్ జట్టు వదిలేస్తుందని ప్రస్తుతం వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సురేశ్ రైనా అభిప్రాయం మాత్రం అందుకు భిన్నంగా ఉంది. రవీంద్ర జడేజా సీఎస్కేకు కీలకమైన ఆటగాడని.. కచ్చితంగా జట్టుతోనే ఉంటాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. "ఎంఎస్ ధోనిని చెన్నైసూపర్ కింగ్స్ కచ్చితంగా రిటైన్ చేసుకుంటుంది. అతడు ఐపీఎల్ 2026 సీజన్ ఆడతాడు. అలాగే కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ కొనసాగుతాడు. రవీంద్ర జడేజాను కూడా సీఎస్కే మరోసారి రిటైన్ చేసుకుంటుంది. అతడు చెన్నైకి ఎంతో కీలకమైన ఆటగాడు. కొన్ని సంవత్సరాలుగా జడేజా జట్టు కోసం ఎంతో చేస్తున్నాడు. కాబట్టి 'సర్ రవీంద్ర జడేజా' కచ్చితంగా టీమ్‌తోనే ఉండాలి' అని సురేశ్ రైనా పేర్కొన్నాడు. అయితే.. రవీంద్ర జడేజా.. రాజస్థాన్ రాయల్స్‌కు వెళతాడు, సంజుశాంసన్ చెన్నైసూపర్ కింగ్స్‌కు వస్తాడు అనే వార్తలు వివవస్తున్న వేళ.. సురేశ్ రైనా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇవి సీఎస్కే అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. ఐపీఎల్‌లోని 10 ఫ్రాంఛైజీలు తమ ఆటగాళ్ల రిటైన్ జాబితాను నవంబర్ 15లోగా ప్రకటించాల్సి ఉంది. అప్పుడే అసలు విషయం తేలే అవకాశముంది. ఎంఎస్ ధోని ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆడతాడని చెన్నైసూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఇటీవలే ధ్రువీకరించిన విషయం తెలిసిందే. దీంతో ధోని రానున్న ఐపీఎల్‌లో ఆడతాడా? లేదా? అనే చర్చకు తెరపడింది. 44 ఏళ్ల ధోనీ ఈ టోర్నీలో అతి పెద్ద వయసున్న ఆటగాడిగా కొనసాగుతున్నాడు. అలాగే గత సీజన్‌లో.. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్న అత్యంత పెద్ద వయస్కుడిగా కూడా రికార్డు నెలకొల్పిన విషయం తెలిసిందే.




## టీ20ల్లో అభిషేక్ శర్మే టాప్

### ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్

పొట్టి ఫార్మాట్లో అభిషేక్ శర్మ సంపూర్ణ ఓపెనర్ అని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ కొనియాడాడు. దీనికి సంబంధించి సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టాడు. 'అభిషేక్ శర్మ టీ20ల్లో పరిపూర్ణ ఓపెనర్. అలాగే అతడు ధైర్యమున్న, నైపుణ్యమున్న బ్యాటర్. ఇందులో ఆశ్చర్యపోవడానికి ఏమీ లేదు' అని పేర్కొన్నాడు. అభిషేక్ శర్మకు సంబంధించిన ఆసక్తికరమైన రహస్యాన్ని అతడి గురువు, టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ బయటపెట్టా డు. బ్యాట్ల విషయంలో అతడికున్న సెంటిమెంట్‌ను గురించి వెల్లడించాడు. 'మనం అభిషేక్ శర్మ నుంచి ఏమైనా తీసుకోవచ్చు. కానీ అతడి నుంచి బ్యాట్‌ను మాత్రం ఎవరూ తీసుకోలేరు. అభిషేక్ దీనికోసం పెద్ద యుద్ధమే చేస్తాడు. అవసరమైతే ఏడుస్తాడు కూడా! కానీ అతడు తన దగ్గరున్న వాటిలోంచి.. ఒక్కటంటే ఒక్క బ్యాట్ కూడా ఎవరికీ ఇవ్వడు. అతడి దగ్గర పది బ్యాట్లున్నా.. అతడు మాత్రం పైకి నాకు రెండే బ్యాట్లున్నాయి' అని అంటాడని యువరాజ్ సింగ్ వెల్లడించాడు. అలాగే.. 'అతడు నా బ్యాట్లన్నీ తీసుకుంటాడు. కానీ అతడివి మాత్రం నాకు అస్సలు ఇవ్వడు' అని యువరాజ్ అన్నాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న అభిషేక్ శర్మ.. యువరాజ్ వ్యాఖ్యలతో నవ్వులు చిందించాడు. అభిషేక్ శర్మను తీర్చిదిద్దడంలో యువరాజ్ సింగ్ కీలకపాత్ర పోషించాడు. అతడు కొన్నాళ్లు అభిషేక్‌కు శిక్షణ ఇచ్చాడు. బ్యాటింగ్‌లో మెలకువలు నేర్పిన విషయం తెలిసిందే. ఇటీవల ముగిసిన ఆసీస్ టూర్‌లో భాగంగా టీ20ల్లో అభిషేక్ శర్మ అద్భుతంగా రాణించాడు. అయిదు మ్యాచుల్లో 163 పరుగులతో సిరీస్‌లో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌ను కైవసం చేసుకున్నాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఈ సిరీస్‌లో మొత్తంగా 188 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. ఆస్ట్రేలియాలో ఆసీస్‌పై ఇదే అత్యుత్తమ పార్ట్‌నర్‌షిప్. వీరు సౌతాఫ్రికా బ్యాటర్లైన డెవాల్డ్ బ్రెవిస్, ట్రిస్టాన్ స్టబ్స్ ఈ సంవత్సరంలో సాధించిన 187 పరుగుల భాగస్వామ్యం రికార్డును అధిగమించారు. అలాగే అభిషేక్ శర్మ గబ్బా వేదికగా జరిగిన అయిదో టీ20లో తన కెరీర్లో 1000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అతడు ఈ ఫీట్‌ను కేవలం 528 బంతుల్లోనే సాధించడం విశేషం.

## టీ20 వరల్డ్‌కప్ 2026కు మూడు నెలలే సమయం

### టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్



ప్రతిష్ఠాత్మకమైన టీ20 వరల్డ్‌కప్ 2026కు ఇంకా మూడు నెలల సమయమే మిగిలిఉంది. ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్.. ఆటగాళ్లకు పలు కీలకమైన సూచనలు చేశాడు. ప్రపంచకప్ కోసం పూర్తిగా సన్నద్ధమవ్వాలని, ఫిట్‌నెస్ పరంగా కూడా సిద్ధంగా ఉండాలని సూచించాడు. అతడు మాట్లాడిన వీడియో క్లిప్‌ను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది. 'మా డ్రెస్సింగ్ రూం.. పారదర్శకంగా ఉంటుంది. మేం దాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నాం. టీ20 వరల్డ్ కప్ కోసం మేం పూర్తిగా సన్నద్ధం కావాల్సిఉంది. మన చేతిలో ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఫిట్‌నెస్ ప్రాముఖ్యాన్ని ఆటగాళ్లంతా అర్థం చేసుకుంటారనుకుంటున్నా' అని గంభీర్ సూటిగా తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. టీ20 వరల్డ్ కప్ 2026 భారత్, శ్రీలంకలో జరగనుంది. ఈ మ్యాచ్‌లు ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్నాయని సమాచారం. వీటికి భారత్‌లోని ముంబయి, దిల్లీ, చెన్నై, అహ్మదాబాద్, కోల్‌కతా వేదిక కానున్నాయి. పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లు మాత్రం శ్రీలంకలోని కొలంబో, క్యాండీ వేదికగా జరగనున్నాయి. పాకిస్థాన్ ఒకవేళ ఫైనల్‌కు చేరుకుంటే తుదిపోరు కొలంబోలో జరగనుంది. ఆ జట్టు మధ్యలోనే నిష్క్రమిస్తే తుదిపోరు అహ్మదాబాద్‌లో జరిగే అవకాశముంది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సిఉంది. ఈ మెగా టోర్నీకి ముందు టీమ్‌ఇండియా.. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌తో అయిదేసి టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఇవన్నీ భారత్‌లోనే జరగనున్నాయి.

## పంత్, ధ్రువ్ జురేల్ తుది జట్టులో ఉండాలి



టీమ్ ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా మొదటి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో వైస్ కెప్టెన్ రిషభ్ పంత్, ధ్రువ్ జురేల్ ఇద్దరూ వికెట్ కీపర్ స్థానం కోసం పోటీ పడుతున్నారు! అయితే వీరిద్దరూ తుదిజట్టులో ఉంటే బాగుంటుందని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. ధ్రువ్ జురేల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో, అలాగే ఇటీవల దక్షిణాఫ్రికా ఏతో ముగిసిన అనధికారిక టెస్ట్‌లో భారత్ ఏ తరఫున సెంచరీలు చేశాడు. దీంతో తుది జట్టు ఎంపిక సెలక్టర్లకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఆకాశ్ చోప్రా.. తన యూట్యూబ్ ఛానల్ వేదికగా సలహా ఇచ్చాడు. 'రిషభ్ పంత్, ధ్రువ్ జురేల్ స్క్వాడ్‌లో ఉన్నారు. రిషభ్ పంత్ వైస్ కెప్టెన్ కాబట్టి కచ్చితంగా తుది జట్టులో ఉంటాడు. నా ఉద్దేశం ప్రకారం ధ్రువ్‌జురేల్‌కు కూడా తుది జట్టులో స్థానం దక్కాలి. అయితే టీమ్‌లో టాప్ ఆర్డర్ నుంచి సాయి సుదర్శన్ లేదా లోయర్ ఆర్డర్ నుంచి నితీశ్ కుమార్ రెడ్డి.. వీరిలో ఒకరిని తప్పించక తప్పదు. సాయి సుదర్శన్‌ను మూడో స్థానంలో ఆడించాలి. సరైన ఫామ్‌లో లేని నితీశ్ కుమార్‌ను పక్కన పెట్టాలి' అని ఆకాశ్ చోప్రా విశ్లేషించాడు.

## నగదు బహుమతులు లభించకపోతే నిరాశకు గురికావొద్దు

### భారత మహిళా క్రికెట్ జట్టుకు గావస్కర్ సందేశం..




వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టు సభ్యులకు టీమ్‌ఇండియా దిగ్గజ బ్యాటర్ సునీల్ గావస్కర్ ఓ సందేశం పంపారు. వరల్డ్ కప్ సాధించిన సందర్భంగా వారికి ఇస్తామని ప్రకటించిన నగదు బహుమతులు లభించకపోతే నిరాశకు గురికావొద్దన్నారు. ఉచిత ప్రచారం పొందడానికి అనేక బ్రాండ్లు, కొంతమంది వ్యక్తులు తప్పుడు ప్రకటనలు చేస్తారని గావస్కర్ అన్నారు. 1983లో భారత పురుషుల జట్టు వరల్డ్ కప్ సాధించినప్పుడు తమకు ఇలాంటి అనుభవం ఎదురైందని గుర్తుచేసుకున్నారు. ఇటీవల జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ సేన దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. ఛాంపియన్‌గా నిలిచిన టీమ్‌ఇండియాకు ఐసీసీ నుంచి దాదాపు రూ.40 కోట్ల ప్రైజ్‌మనీ అందనుంది. బీసీసీఐ రూ.51 కోట్ల నగదు బహుమతి ప్రకటించింది. వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఉన్న తమ రాష్ట్రాల క్రికెటర్లకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నగదు బహుమతి అందిస్తామని హామీ ఇచ్చాయి. జట్టులోని స్టార్ ఆటగాళ్లతో కొన్ని బ్రాండ్స్ స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాగ్దానం చేసినట్లుగా నగదు బహుమతులు అందకపోతే నిరుత్సాహానికి గురికావొద్దని భారత మహిళల జట్టుకు గావస్కర్ సూచించారు. 'వరల్డ్ కప్ సాధించిన భారత అమ్మాయిలకు ఒక హెచ్చరిక. వాగ్దానం చేసిన వాటిలో కొన్ని అవార్డులు మీకు రాకపోతే దయచేసి నిరాశ చెందకండి. భారత్‌లో కొంతమంది ప్రకటనదారులు, బ్రాండ్లు, వ్యక్తులు ఉచితంగా ప్రచారం పొందడానికి మిమ్మల్ని వాడుకుంటారు. జట్టును అభినందిస్తూ పూర్తి పేజీ ప్రకటనలు ఇస్తారు. హోర్డింగ్‌లు పెడతారు. జట్టు, ఆటగాళ్ల వ్యక్తిగత స్పాన్సర్లు కాకుండా మిగిలిన వారు తమ బ్రాండ్లను లేదా తమ గురించి ప్రచారం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప భారత క్రికెట్‌కు కీర్తిని తెచ్చిన వారికి ఏమీ ఇవ్వరు. 1983లో ప్రపంచ కప్ సాధించిన జట్టుకు కూడా చాలా వాగ్దానాలు చేశారు. అప్పట్లో మీడియాలో చాలా కవరేజ్ వచ్చింది. దాదాపు అవన్నీ ఎప్పుడూ కార్యరూపం దాల్చలేదు. ఈ విషయంలో మీడియాను నిందించలేం. ఎందుకంటే వారు ఈ సిగ్గులేని వ్యక్తులు తమను కూడా ఉపయోగించుకుంటున్నారని గ్రహించకుండా గొప్ప ప్రకటనలను సంతోషంగా ప్రచారం చేశారు. కాబట్టి అమ్మాయిలారా ఈ సిగ్గులేని వారు తమను తాము ప్రమోట్ చేసుకోవడానికి మీ విజయాన్ని ఉపయోగిస్తుంటే బాధపడకండి. ప్రపంచ కప్ సాధించిన మీకు మరోసారి హృదయపూర్వక అభినందనలు. దేశం మిమ్మల్ని చూసి గర్విస్తోంది. జై హింద్' అని గావస్కర్ వివరించారు.




## ఉడాయ్ నుంచి కొత్త ఆధార్ యాప్

భారత్ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కొత్త ఆధార్ యాప్‌ను తీసుకొచ్చింది. తమ ఆధార్ వివరాలను ఫోన్‌లో స్మార్ట్‌గా సేవ్ చేసి పెట్టుకోవడం, అవసరమైన వివరాలను ఇతరులతో సులువుగా పంచుకోవడం కోసం ఈ యాప్‌ను తీసుకొచ్చింది. ఆండ్రాయిడ్ యూజర్లు గూగుల్ ప్లేస్టోర్ నుంచి, ఐఫోన్ యూజర్లు యాపిల్ స్టోర్ నుంచి దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఉడాయ్ ఎక్స్ వేదికగా తెలిపింది. ఈ యాప్ ద్వారా పేపర్‌లెస్ ఎక్స్‌పీరియన్స్ పొందొచ్చని పేర్కొంది. ఉడాయ్ నుంచి ఇప్పటికే ఎంఆధార్ పేరిట ఓ యాప్ అందుబాటులో ఉంది. దీనికి అదనంగా ఈ కొత్త యాప్‌ను తీసుకొచ్చారు. ఎం ఆధార్ తరహాలో దీంట్లో డిజిటల్ కార్డు డౌన్‌లోడ్, పీవీసీ కార్డు కోసం ఆర్డర్ చేయడం, ఇ-మెయిల్, మొబైల్ నంబర్ వెరిఫికేషన్, వర్చువల్ ఐడీ జనరేషన్ వంటి ఫీచర్లు ఏవీ ఉండవు. కేవలం మీ ఆధార్ వివరాలను భద్రపరుచుకోవడం, ఇతరులతో పంచుకోవడానికి ఉద్దేశించి మాత్రమే ఈ యాప్‌ను తీసుకొచ్చారు.

#### కొత్త యాప్‌లో ఏమున్నాయ్?

ఆధార్ కార్డును ప్రతిసారీ వెంట తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా.. డిజిటల్‌గా అందుబాటులో ఉంచుకోవడానికి కొత్త ఆధార్ యాప్ ఉపయోగపడుతుంది. కుటుంబసభ్యుల ఆధార్ వివరాలన్నీ ఒకే డివైజ్‌లో పొందుపరచొచ్చు. ఫేస్ అథంటికేషన్ ఫీచర్ కూడా ఉంది. మీ కార్డు వివరాలను ఎవరితోనైనా షేర్ చేసుకోవాలన్నా ఈ యాప్ ద్వారా సులువు. ఆధార్‌లోని ఏయే వివరాలు పంచుకోవాలనుకుంటున్నారో వాటిని మాత్రమే ఎంపిక చేసుకునే సదుపాయం ఉంది. ఆధార్ బయోమెట్రిక్ వివరాలను లాక్ లేదా అన్‌లాక్ చేసుకునే వెసులుబాటూ ఉంది. మీ ఆధార్ వివరాలను చివరిసారిగా ఎక్కడ వినియోగించిందీ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

lenskart

## ఎంట్రీలో నిరాశపర్చిన లెన్స్‌కార్ట్..

### లిస్టింగ్ వేళ సీఈవో ఎమోషనల్ పోస్ట్

ప్రముఖ కళ్లజోళ్ల విక్రయ సంస్థ లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్లు సోమవారం స్టాక్‌మార్కెట్‌లో లిస్ట్ అయ్యాయి. దలాల్‌స్ట్రీట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ షేర్లు.. అరంగేట్రంలో నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.402 కాగా.. ఎన్ఎస్ఈలో రూ.7 డిస్కౌంట్‌తో రూ.395 వద్ద, బీఎస్ఈలో రూ.12 డిస్కౌంట్‌తో రూ.390 వద్ద షేర్లు లిస్ట్ అయ్యాయి. లెన్స్‌కార్ట్ రూ.7,278 కోట్ల నిధులు సమీకరించడంలో భాగంగా 9.97 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా.. 281 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ కోటా 40.35 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకోగా.. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 18.23 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. రిటైల్ పోర్షన్ 7.54 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఐపీఓలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.382- 402గా కంపెనీ నిర్ణయించింది. ఇదిలా ఉంటే.. డిసెంబర్ చివరినాటికి లెన్స్‌కార్ట్ ఏఐ ఆధారిత స్మార్ట్ కళ్లద్దాలను తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.


#### సీఈవో ఎమోషనల్ పోస్ట్..

ఈ లిస్టింగ్ వేళ లెన్స్‌కార్ట్ సీఈవో పీయూష్ బన్సల్ ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. "లెన్స్‌కార్ట్ దలాల్ స్ట్రీట్‌లో గంట మోగించనుంది. ఇది నాకు ముగింపు కాదు. ఇదే ప్రారంభం అనిపిస్తుంది. మేం కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తోన్న సమయంలో భారత్‌ను అందులో భాగం చేయాలనుకుంటున్నాం. మీరు ఎప్పుడైనా లెన్స్‌కార్ట్ కళ్లద్దాలు ధరిస్తే ఒక సెల్ఫీ తీసుకొని, హ్యాష్‌ట్యాగ్‌తో దానిని షేర్ చేయండి" అని కోరారు. అలాగే తన బృందానికి, వినియోగదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. లెన్స్‌కార్ట్ ఐపీఓ విషయంలో నెలకొన్న బజ్ నేపథ్యంలో గూగుల్‌లో దీని గురించి నెటిజన్లు తెగ ఆరాతీశారు. దీంతో గూగుల్ ట్రెండ్స్‌లో కొనసాగుతోంది.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక



# రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి భర్త మహాశయులారా టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి భర్త మహాశయులారా టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

## మీ ఆతిథ్యం అదుర్స్.. ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# అటు చిరు.. ఇటు చరణ్

## తండ్రీకొడుకులు అదరగొడుతున్నారు

ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట, ఫైట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అదెలా అంటారా? అటు చిరంజీవి, ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.

### 'మీసాల పిల్ల' రికార్డు వ్యూస్

అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల' సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50ం మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది.

### తండ్రిని మించిన తనయుడు..

సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50ం మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది ప్రేక్షకుల ముందుకురానుంది.

## త్రిష నివాసానికి బాంబు బెదిరింపు




ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ నగరాల్లో బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా పాఠశాలలు, ప్రముఖ కట్టడాలు, సెలబ్రేటీల ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దుండగులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులోని చెన్నై నగరంలో ప్రముఖుల ఇళ్లకు వరుసగా బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. తాజాగా ప్రముఖ నటి త్రిష నివాసానికి మరోసారి బెదిరింపు వచ్చాయి. చెన్నై ఆళ్వార్‌పేట్‌లో ఆమె నివాసంలో బాంబ్ ఉన్నట్టు అనామక ఈమెయిల్ ద్వారా సమాచారం వచ్చింది. ఈ సమాచారం అందగానే పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిఫ్యూజల్ టీమ్ అక్కడికి చేరుకొని తనిఖీలు చేశారు. సుమారు రెండు గంటల పాటు సాగిన పరిశీలన అనంతరం ఎటువంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు కనుగొనబడలేదు. ఈ నేపథ్యంలో ఇది బూటకపు బెదిరింపు అని అధికారులు తెలిపారు. కాగా ఇది త్రిష నివాసానికి వచ్చిన నాలుగో బాంబ్ బెదిరింపు. పోలీసులు సైబర్ ట్రాకింగ్, భద్రతా చర్యలను మరింత బలపరిచారు. ప్రజల్లో భయాందోళనలకు తావు లేకుండా అదనపు రక్షణ ఏర్పాట్లు చేశారు.




## శర్వానంద్ తాజా చిత్రం బైకర్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయి-న్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

## రాజాసాబ్‌పై పెరుగుతున్న అంచనాలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్ కామెడీ ది రాజా సాబ్ చిత్రం పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా రెబెల్ సాబ్ అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీ దారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభి ప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరుగుతుందని తెలియజేశారు. 'ది రాజా సాబ్'లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 1014 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో 'ది రాజా సాబ్' నువచ్చే జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



## ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల

ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం ప్రేమంటే శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట పెళ్లి షురూను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com